## విధ్వంస స్వభావం

| భద్రతలేని పరిస్థితులు | | సహజ పరిస్థితులు |
|---|---|---|
| బలహీనమైన వాతావరణం | విధ్వంసం | భూకంపాలు |
| ప్రమాదకరమైన ప్రాంతాలు | | పెనుగాలులు |
| ప్రమాదకరమైన భవనాలునిర్మాణాలు. | | వరదలు |
| అడవుల నరికివేత | | అగ్ని పర్వతాలు |
| బలహీనమైన ఆర్థిక స్థితి. | | దుర్భిక్షం |
| జీవనాధారాలు ఇబ్బంది. | | |
| భూపతనమైన ఆర్థిక స్థాయి. | | |

**ప్రాకృతిక సంఘటనలు**

భూకంపాలు, వరదలు, వంటి సహజ విధ్వంసాలు ధన ప్రాణాలకు హాని కల్గిస్తాయి. ఏ ఎడారిలోనో అయితే భూకంప వల్ల ప్రమాదం ఉండదు. భద్రత కల్గిన నివాసాలలో నివసించే శాన్‌ఫ్రాన్సిస్‌కో నగరాలలో భూకంపం వచ్చినా భయం ఉండదు. ప్రజలు భద్రత లేని ఇళ్ళల్లో ఉండే ప్రాంతాలలో భూకంపం వస్తే ప్రమాదం ఎక్కువ. ఈ క్రింది రెండు అంశాలు కలిస్తే ప్రమాదం భయంకరంగా ఉంటుంది.

✧ భద్రతలేని ప్రజలు నివసించే ప్రాంతం.
✧ వరదలు, భూకంపం, తుఫాను బీభత్సం సృష్టిస్తాయి.

సాధారణంగా ఈ ప్రాకృతిక విపత్తులను మనం నిందిస్తుంటాం. కానీ అది సరికాదు. ప్రజలు రక్షణ లేక పేదరికంలో మగ్గుతున్న ప్రాంతాల్లోనే నష్టం ఎక్కువగా జరుగుతుంది. తరచుగా వరదలు, భూకంపాలు, వచ్చే ప్రాంతాల్లో తాము ఉంటున్నమని ప్రజలకు తెలుసు. అయినా సురక్షిత ప్రాంతాల్లో నివసించడానికి వారికి ఆర్థిక స్తోమత ఉండదు.

అందుచేత విధ్వంసానికి అసలు కారణాలను తెలుసుకుంటే అందుకు అనువుగా నష్ట నివారణా పథకాలు, సహాయ కార్యక్రమాలు చేపట్ట వచ్చు. ఇందుకు మార్గ దర్శకమైన అంశాలను క్రింది బాక్సులో ఇస్తున్నాము.


చక్కటి భవన నిర్మాణం, ఆర్థికాభివృద్ధి ఆరోగ్య ప్రమాదమైన సమాజ పరిస్థితులు, ఇందుకు దోహదం చేస్తాయి. గాలి ఉధృతని అణిచే చర్యలు, వరద నిరోధక చర్యలు, హెచ్చరికలు, ఇటువంటివి. ఇలా చెయ్యగలిగితే ఆయా ప్రాంతాలలో నష్టాన్ని తగ్గించి, హెచ్చు లాభాలు గడించవచ్చు.

## విధ్వంసాన్ని తగ్గించడం

| భద్రతా పరిస్థితులు | | తగ్గిన విధ్వంసం |
|---|---|---|
| రక్షిత వాతావరణం చర్యలు | | ముందు హెచ్చరిక |
| భవన నిర్మాణాలకి చక్కటి ప్రాంతాలు | | వాయు నిరోధకాలు |
| పటిష్టము, భద్రము అయిన భవనాలు | అదుపు లో ఉన్న పరిస్థితి | రక్షిత గృహాలు |
| అడవుల పెంపకం | | వరద నియంత్రణ |
| పరిపుష్టమైన స్థానిక ఆర్థిక పరిస్థితి | | సేద్యపు నీటి సౌకర్యాలు |
| అల్పాదాయ వర్గాల అభ్యున్నతి. | | |

తక్కువ విధ్వంసం ప్రాణ నష్టం ఉండదు.

# విధ్వంసం ఎందుకు వస్తుంది




## తేరుకొనే ప్రక్రియ

విధ్వంసం లేదా ఆపద రాగానే తక్షణం దాని వలన బాధలకు గురైన ప్రజలందరికి మొట్టమొదటగా ఆహారం, అందివ్వాలి. నీడ కల్పించాలి. గాయాలు మాన్పించాలి. దీనినే సహాయ కార్యక్రమం అంటారు. ఈ దశలో ఆపదకు గురి అయిన వారికి బట్టలు వైద్య సదుపాయం అందించాలి. విధ్వసం కొద్ది సేపే జరిగినప్పటికీ సహాయక కార్యక్రమాలు వారాల కొలదీ జరపాలి. కరువులు దుర్భిక్షం వంటి సంఘటనలలో సహాయక కార్యక్రమాలు నెలల కొలదీ జరగవలసి ఉంటుంది.

**పునరుద్ధరణ** : విధ్వంసం తర్వాత జరిగే కార్యక్రమాన్ని తిరిగి నిర్మాణం లేదా పునరుద్ధరణ అంటారు. మౌలిక సౌకర్యాలు కల్పించడం దీని లక్ష్యం. ఇందువల్ల ప్రజలకు సాధారణ జీవితం గడిపే అవకాశం లభిస్తుంది. ఉదాహరణకు రైతులకు విత్తనాలు అందించడం, వ్యాపార వేత్తలకు ఆర్థిక సహాయం చెయ్యడం దీని క్రిందకి వస్తాయి.

**తిరిగి నిర్మించడం** : ఇది కూడా పునరుద్ధరణ క్రిందకే వస్తుంది. ఉదాహరణకు నివాసభవనాలు, వ్యాపార కట్టడాలు తిరిగి నిర్మించడ మన్నమాట. ఈపున నిర్మాణంలో భవనాలను భూకంపాలు, వరదలు, వంటి ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకునేంత బలంగా నిర్మించాలి.

**భూకంప నష్టం తగ్గింపు కార్యక్రమం (యు.ఇ.వి.ఆర్.)**
**విజయవాడ నగరపాలక సంస్థ**

# రక్షణ విధానం

విధ్వంసం తర్వాత సత్వరం ఆదుకొనడమే సరిపడదు. భవిష్యత్తు లో ఇటువంటి వైపరీత్యానికి తట్టుకునే టట్లు ఈ రక్షణ చర్యలు ఉండాలి. అనగా సమాజం విధ్వంసాలకు తట్టుకుని తననుతాను రక్షించుకునే టట్లు చెయ్యాలి. దీనినే భద్రతా చర్య అంటారు. సమాజంలో అత్యధికంగా వైపరీత్యాలకు గురయ్యే వర్గాలకు ఈ భద్రతా వ్యూహాన్ని వర్తింప చేయ్యాలి.

**నష్టాలు తగ్గించడం**

వైపరిత్యం తర్వాత ఈ చర్య గైకొనాలి. భవిష్యత్తులో ఇటువంటి విపరీతాల వలన నష్టాలు తగ్గించడం వీరి ఆంతర్యం. వరదల సమయంలో గోడలు కూలి పోకుండా భూకంపానికి బీటలు తియ్య కుండా భవనాలనే గోడలు నిర్మించడం ఇటువంటి చర్య. వెదురు కాలంలో ఆహార ధాన్యాలను నిలువ చెయ్యడానికి బలమైన గాదెలు వంటివి నిర్మించడం, దీని క్రిందకు వస్తాయి. అలాగే ఇటువంటి వైపరీత్యాల వేళ నష్టాన్ని భయాన్ని, తగ్గించే చర్యల గురించి లోతుగా ఆలోచించాలి.

**ఆచరణాత్మక చర్యలు**

**వరదలు :**

✧ నీటి నిలువ చర్యలు.
✧ అధిక నీరు ప్రవాహానికి కాలువలు.
✧ ఇంటిలో ఇసుక బస్తాలు నిల్వ
✧ ఎత్తు ప్రదేశాలలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు గాదెల నిర్మాణం.
✧ నేలమీద విద్యుత్ సాకెట్లు పెట్టవద్దు.
✧ పై కప్పు ద్వారా బయటకు పోయే సౌకర్యం.
✧ వరదకు తట్టుకునే పంటలు వెయ్యాలి.

**భూకంపాలు :**

✧ కొత్త బిల్డింగులను, పై కప్పులను, గోడలు, పటిష్ట పర్చాలి. అలాగే లోహంతో, కలపతో పునాదులు గట్టి చెయ్యాలి.
✧ ఆపదల వేళ ప్రజలు ఎక్కువగా తలదాచుకొనే స్కూళ్ళు, కాలేజీలు, ఆడిటోరియంలు, వంటి సామాజిక భవనాలను పటిష్టంగా నిర్మించాలి.
✧ ఏ కొత్త భవనం నిర్మించినా, వరదలకు, భూకంపాలకు, తట్టుకునేలా ఉండాలి.

**దుర్భిక్షం :**

✧ నీటి పారుదల వసతి.
✧ భూమి మెరక వెయ్యకుండా చర్యలు.
✧ నీటిసేద్యపు చర్యలు.
✧ ధాన్యపు గాదెల నిర్మాణం.

**సంసిద్ధత :**

ఆపదకు, నష్టం తగ్గింపునకు, మధ్యన సమాజం ఉండవలసిన పద్ధతి ఇది. సమాజం ఎదుర్కొనే వైపరీత్యాలను తగ్గించడం. సన్నద్ధత కూడా భవిష్యత్తులో నష్టాలను తగ్గించే చర్యే. ఉదాహరణకు వరద ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించే ముందు చూపు. దురదృష్టవశాత్తు మన సమాజం ఇటువంటి సంసిద్ధత కనబరచదు. ఆపదమీద పడ్డాక పరుగులు తియ్యడం మన బలహీనత. అలాకాక సమాజం విపత్తుకు, నష్టం తగ్గింపుకు మధ్యన భాద్యతా చర్యగా సర్వ సంసిద్ధంగా ఉంటే "ఆపదల చక్రం" మరల మరల తిరగదు.